జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

బుధవారం | 7-5-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 331 పేజీలు: 4 వెల: రూ.7



# రోజుకు.. రూ.20వేలు వడ్డీ

*** రమ్మీ టార్చర్‌కు మరో బలి! * సెల్ఫీ వీడియోతో కలకలం**
*** బెట్టింగ్‌లోకి లాగి అప్పుల్లో ముంచిన ఫైనాన్స్ వ్యాపారి**
*** రౌడీయిజం, ఆస్తుల లాక్కొట్టే వ్యవహారాలపై విచారణకు డిమాండ్**



శ్రీకాకుళం, మే 6 (వార్త):
"అమ్మా భానూ... బతకగలనో లేదో తెలియదు. నన్ను క్షమించు..." - ఇవి జలుమూరు మండలం బొడ్డపాడుకు చెందిన అంపోలు తిరుపతిరావు చివరిసారిగా తన సెల్ఫీ వీడియోలో భార్యకు చెప్పిన మాటలు. వడ్డీ వ్యాపారి బరాటం రమణమూర్తి అలియాస్ రమ్మీ వేధింపులు తట్టుకోలేక, కుటుంబాన్ని ఎవరికి ఏమన్నదీ చెప్పకుండా అదృశ్యమయ్యాడు. తాను చనిపోతానో బతికే ఉంటానో తెలియదంటూ వీడియోలో చెప్పిన వ్యాఖ్యలు ఇప్పుడు జిల్లాను ఉలిక్కిపడేలా చేస్తున్నాయి. వివరాల్లోకి వెళితే..
తిరుపతిరావు ఒకప్పుడు కేబుల్ లైన్ల కాంట్రాక్టర్. తరువాత ఇసుక వ్యాపారాల్లో స్లీపింగ్ పార్టనర్, ఆసుపత్రిలో వాటాదారుడిగా కూడా నడిచాడు. కానీ వ్యాపార లావాదేవీల కోసం రమ్మీ వద్ద అప్పు తీసుకున్నప్పటి నుంచి మోసం ప్రారంభమైంది. వీడియో ప్రకారం రూ.20 లక్షలు అప్పు తీసుకొని, దానికి రోజుకు రూ.20వేలు చొప్పున వడ్డీ కడుతూ వచ్చిన తిరుపతిరావు, చివరకు ఒత్తిడిని తట్టుకోలేక మాయమయ్యాడు.

## బెట్టింగ్‌లోకి లాగి, వ్యాపారాన్ని చితికించాడు

స్థానికులు చెబుతున్నది ఏమిటంటే రమ్మీ మొదట వ్యాపారానికి అప్పిచ్చినట్టు తలపెట్టి తిరుపతిరావుని క్రికెట్ బుకీకి వ్యసనపరుడిగా మార్చాడని. గెలిస్తే వాటా తీసుకునేవాడు, ఓడితే మాత్రం మొత్తం బాధ్యత అతనిపైనే పెడుతూ అప్పులను పెంచాడట. అప్పుల ఒత్తిడి వల్ల తన మిత్రుడి స్థలాలు రమ్మీ పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించాల్సి వచ్చాయని సమాచారం. తిరుపతిరావు అప్పుల వల్ల తన మిత్రుడి రూ.2.5 కోట్ల స్థలాన్ని కోల్పోయాడన్నది తీవ్ర ఆందోళనకరమైన విషయం.

రమ్మీ వ్యవహారాలపై మోసం, మానసిక వేధింపుల ఆరోపణలు
శ్రీకాకుళం చిత్తరంజన్ వీధిలో రమ్మీకి ఫైనాన్స్ కార్యాలయం ఉంది. కోర్టుల్లో వేలాది కేసులు. ప్రామిసరీ నోట్లు, చెక్కులు, ఆస్తుల హస్తాంతరణపై ఎక్కువ దాఖల్లు ఇతడివేసేనంటున్నారు. వడ్డీ కట్టలేక భూములు, ఇళ్లు కోల్పోయినవారు, చివరకు ప్రాణాలు కోల్పోయినవారు కూడా ఉన్నారని విన్నిపులు వినిపిస్తున్నాయి.



## గతంలో కూడా బాధితులే! మరణించిన నేతపై ఒత్తిడి

మాజీ కౌన్సిలర్ సిగిరెడ్డి నాగు కూడా రమ్మీ బాధితుడే. రూ.7 లక్షలు అప్పు తీసుకున్న నాగుపై తీవ్ర ఒత్తిడి తేవడంతో గుండెపోటుతో మరణించాడని తెలిసింది. నాగు చనిపోయినా రమ్మీ స్టాఫ్ ఆయన కుటుంబానికి కాల్స్ చేస్తూ, ఆస్తులు స్వాధీనం చేసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

## ఫైనాన్స్ లైసెన్సుతోనా? రౌడీమూకలతోనా?

రమ్మీ ఫైనాన్స్‌కు లైసెన్స్ ఉందా లేదా అన్నది సొంతంగా అడుగుతున్న ప్రశ్న. బ్యాంకు అకౌంట్లు పరిశీలిస్తే అతడి అక్రమ లావాదేవీలు బహిర్గతమయ్యే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు. అతడి దగ్గర అప్పు తీసుకున్నవారు ఎవరూ పూర్తి లావాదేవీలను రికార్డుల్లో చూపించకుండా బాధలు పడ్డారు.

## భార్య పరిస్థితి విషమం

తిరుపతిరావు భార్య అంపోలు భాను జలుమూరు మండలం బొడ్డపాడు గ్రామ సర్పంచ్. ఆమె బ్రెయిన్‌లో నీరు చేరడంతో చికిత్స పొందుతున్న తరుణంలో భర్త అదృశ్యమవడంతో కుటుంబం మానసికంగా మరింత ఆందోళనలో పడింది.

## చెక్ చెప్పాల్సిందే..

శ్రీకాకుళంలో వడ్డీ వ్యాపారానికి, ఫైనాన్స్ మాఫియాకు చెక్ పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సెల్ఫీ వీడియోలు వస్తేనే స్పందించే తత్వాన్ని అధికారులు మార్చుకోవాలి. రమ్మీ లాంటి వారిపై నిఘా పెట్టి, బాధితులను ఆదుకునేలా చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.
(ఇంకా... రమ్మీ వ్యాపార మాఫియా నేపథ్యంలో, ఇతర బాధితుల వివరాలు, అధికారులు తీసుకుంటున్న చర్యలపై రాబోయే సంచికలో విశ్లేషణతో కలుద్దాం)

## ఆహార భద్రత నియమాలు పాటించని వ్యాపారులపై కఠిన చర్యలు



**-జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్**

**శ్రీకాకుళం, మే 6(వార్త):** జిల్లాలో ఆహార భద్రత నియమాలు పాటించని వ్యాపారులపై కఠిన చర్యలు తప్పవని జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ మంగళవారం తెలిపారు. ఆహార భద్రత నియమాలు పాటించని వ్యాపారులపై ఆయన కలెక్టర్ కార్యాలయంలో (6వ తేదీన) విచారణ చేసి రూ.1,20,000/-లు జరిమానా విధించినట్లు వివరించారు. ఆహార పదార్థాల తయారీ, అమ్మకాలు చేసే వారు అక్రమాలకు పాల్పడిన వారిపై ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ చట్టం-2006లోని నియమ, నిబంధనల ప్రకారం చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు.

## విధుల్లో అలసత్వంపై ఉపాధి ఏపీవోపై కలెక్టర్ ఆగ్రహం



**సంతబొమ్మాళి, మే 6(వార్త):** విధుల్లో అలసత్వంపై సంతబొమ్మాళి మండల ఉపాధి ఏపివో పంగ నర్సింహమూర్తిపై జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం జిల్లాలో ఫారంపాండ్స్ నిర్మాణాలపై జిల్లా కలెక్టర్ సిబ్బందితో గూగుల్ మీట్ నిర్వహించారు. మండలంలోని పొలాల్లో నీటినిల్వలు ఉంచేందుకు 420 ఫారం పాండ్లు నిర్మాణం చేపట్టాలని లక్ష్యం గా నిర్ణయించారు. అయితే పలుసార్లు సమీక్షలు నిర్వహించిన ఉపాధి ఫారం పాండ్స్ నిర్మాణాలపై మండల సిబ్బంది అలసత్వం వహించారు. ఇప్పటి వరకు కేవలం మండలంలో 16 ఫారంపాండ్‌లు మాత్రమే నిర్మాణాలు జరిగాయి. దీంతో జిల్లా కలెక్టర్ ఏపివో నర్సింహ మూర్తిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పనితీరు మార్చుకోకుంటే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.

దీనిపై డ్వామా పిడి సుధాకర్ వివ రణ కోరగా వారి ఫారం ఫౌండ్స్ నిర్మాణాల్లో చాలా వెనకబడి ఉన్నారని పనితీరు మార్చుకోవాలని జిల్లా కలెక్టర్ ఏపివోపై ఆగ్రహం వ్యక్తం చేశారన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

**- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

**-తొమ్మిది మంది లబ్ధిదారులకు**

**రూ.7,71,067 లక్షలు చెక్కుల పంపిణీ**



**కోటబొమ్మాళి, మే 6(వార్త):** వివిధ అనారోగ్య కారణంగా ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందిన బాధితులను ఆదుకునేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆర్థిక సహాయంఅందిస్తున్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. టెక్కలి నియోజకవర్గం నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి సహాయనిధి కింద లబ్ధిదారులకు రూ. 7,71,067 లక్షలు చెక్కులను తొమ్మిది మంది లబ్ధిదారులకు మంత్రి పంపిణీ చేశారు ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఏ ఒక్కరు వైద్యం కోసం ఇబ్బందులు పడకూడదని ఆశయంతో నా వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆపద సమయంలో అత్యవసరంగా అప్పు చేసి వైద్యం చేయించుకున్న పేదలకు రిలీఫ్ ఫండ్ కొండంత అండగా నిలుస్తుంది అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ ప్రైవేటు వైద్యశాలలో లక్షలు ఖర్చుచేసి వైద్యం చేయించుకున్న లబ్ధిదారులకు ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధి దారులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

## సోషల్ మీడియాలో విద్వేషాలు రెచ్చగొడితే చర్యలు



**శ్రీకాకుళం, మే 6(వార్త):** సామాజిక మాధ్యమంలో (సోషల్ మీడియా) వేదికగా ఇతరులను కించపరిచేలా అసభ్యకరమైన,అనైతిక, అవమానకర రీతిలో పోస్టులు పెడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి, హెచ్చరించారు.ఇప్పటికే జిల్లాలో పలు పోలీస్ స్టేషన్లో నమోదైన సోషల్ మీడియా కేసులలో పలువురు నిందితులను గుర్తించి అరెస్టు చేయడం జరిగిందన్నారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయం నుంచి జిల్లా ఎస్పీ జిల్లాలో ఉన్న పోలీసు అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సోషల్ మీడియా, సైబర్ కేసులు నమోదు, దర్యాప్తు, ముద్దాయిలు అరెస్టు, ఆర్థిక సైబర్ నేరాల్లో పోగొట్టుకున్న నగదు ఫ్రిజ్ తదితర అంశాలపై అదనపు ఎస్పీ కెవి రమణ తో కలిసి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ క్రమంలో ముందుగా పోలీసు అధికారులకు సైబర్ నేరాల దర్యాప్తు' కు చేపట్టాల్సిన మెలకవలు, అసత్య ప్రచారాలు చేస్తున్న వారిపై నిఘా,అరెస్టు, తీసుకోవాల్సిన చర్యలు, కేసులు సులభతరంగా ఛేదించేందుకు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించే పద్ధతిపై జిల్లా ఎస్పీ సూచనలు, దిశ నిర్దేశాలు చేశారు . ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ సైబర్ కేసులు ఛేదించడంలో ప్రతి అంశాన్ని కూడా కీలకంగా తీసుకోవాలని అన్నారు.సైబర్ నేరగాళ్ల చేతిలో బాధిత వ్యక్తులు పోగొట్టుకున్న నగదును గోల్డెన్ అవర్ లో ఫ్రీజ్ చేయించి కేసులు దర్యాప్తు అనంతరం చట్ట ప్రకారం కోర్టు ద్వారా ఫ్రీజింగ్ చేసిన నగదును బాధితులకు అప్పగించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రస్తుతం లభిస్తున్న టూల్స్, బేసిక్ నాలెడ్జ్ తోపాటు హ్యూమన్ ఇంటెలిజెన్స్ తో కేసులు చాకచక్యంగా సులభంగా ఛేదించాలని ఎస్పీ సూచించారు. ఈ జూమ్ కాన్ఫరెన్స్ ముందు డిఎస్పీలు,సిఐలు,ఎస్సైలు వారి యొక్క

## 'పారుపల్లి'కి గౌరవ డాక్టరేట్

**ఎచ్చెర్ల, మే 6(వార్త):** ఎచ్చెర్ల మండలం కేశవరావుపేట ఉన్నత పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పారుపల్లి శ్రీనివాసరావుకు గౌరవ డాక్టరేట్ లభించింది. గడచిన 35 సంవత్సరాలుగా సామాజిక సేవా రంగంలో ఆయన అందిస్తున్న సేవలను గుర్తిస్తూ ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సహారా చారిటబుల్ ట్రస్ట్ ఈ పురస్కారాన్ని మంగళవారం ప్రకటించింది. ఈ మేరకు ట్రస్ట్ జాతీయ చైర్మన్ అఖిలేష్ అహ్మద్ గౌరవ డాక్టరేట్ ను శ్రీనివాసరావుకు అందజేశారు. శ్రీనివాసరావు లావేరు మండలం మురపాక గ్రామ వాసి. ఎచ్చెర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు తమ తల్లిదండ్రులను రోడ్డు ప్రమాదంలో కోల్పోయిన సందర్భంలో శ్రీనివాసరావు తోటి ఉపాధ్యాయుల వద్ద విరాళాలు సేకరించి ఆ విద్యార్థుల పేరిట లక్ష రూపాయలు డిపాజిట్ చేసి ఆ డిపాజిట్ మొత్తాలను బాండ్లను అప్పటి జిల్లా కలెక్టర్ మన్ జీర్ జిలాని సమూన్ చేతుల మీదుగా ఆ విద్యార్థులకు అందించారు. దాంతో పాటుగా సంవత్సరం పాటు ఆ విద్యార్థులకు నిర్వహణ వ్యయం కింద నెలకు 3000 రూపాయలు వంతున దాతల నుండి సేకరించి ఆ విద్యార్థులకు ప్రతినెల అందజేశారు. అదేవిధంగా అదే పాఠశాలలో మూడో తరగతి చదువుతున్న గణేష్ అనే విద్యార్థి వాషింగ్ మిషన్ లో చేయి కోల్పోయిన ఘటనలో శ్రీనివాసరావు స్వయంగా ఆ విద్యార్థికి మంగళూరు రోటరీ క్లబ్ కు తీసుకువెళ్లి కృత్రిమ చేయి అమర్చడంతో పాటు 50 వేల రూపాయలు విరాళాలుగా సేకరించి ఆవిద్యార్థి పేరున డిపాజిట్ చేయించారు.

ఈ తరహా సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారం శ్రీనివాసరావు లభించింది. శ్రీనివాసరావుకు ఈ పురస్కారం లభించడం పట్ల పలువురు స్నేహితులు, అభిమానులు, విద్యావేత్తలు ఆయనకి అభినందనలు తెలియజేశారు.






## మరణించిన హెూంగార్డు కుటుంబానికి ఆర్థికసాయం

**శ్రీకాకుళం, మే 6(వార్త):** శ్రీకాకుళం జిల్లా హెూంగార్డు యూనిటుకు చెందిన హెూంగార్డు సింగూరు రాజేశ్వరరావు ఆర్మ్డ్ రిజర్వ్ ప్రధాన కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు.ఈ నేపథ్యంలో రాజేశ్వరరావు సతీమణి సింగూరు లక్ష్మి నకు శ్రీకాకుళం జిల్లాల్లో విధులు నిర్వహిస్తున్న హెూంగార్డులు అందరు స్వచ్ఛందంగా అందించిన ఒక రోజు దినసరి వేతనాన్ని (అలవెన్స్) సమకూర్చి ఆర్థిక సహాయం రూపంలో మొత్తం రూ.4 లక్షల,4 వేల రూపాయలు- నగదు చెక్కును శ్రీకాకుళం జిల్లా ఎస్పీ శ్రీ కెవి మహేశ్వర రెడ్డి,ఐపిఎస్ గారు మంగళవారం ఉదయం జిల్లా పోలీసు కార్యాలయంలో అందించారు.హెూంగార్డులు విధి నిర్వహణలో మృతి చెందిన లేదా పదవీ విరమణ పొందిన వారి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునేందుకు హెూంగార్డులంతా తమ ఒక రోజు వేతనాన్ని విరాళంగా అందిస్తున్నారు. సహచర ఉద్యోగికి సహాయం చేస్తూ హెూంగార్డు అందరు ఐక్యత భావాన్ని చాటారుని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కొనియాడారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ కెవి రమణ,ఏ.ఓ సి హెచ్ గోపినాథ్, డిఎస్పీ ఎల్.శేషాద్రి,అర్ఎస్సై వెంకట రమణ పాల్గొన్నారు.

## నాటుసారా కేసుల్లో ఐదుగురి అరెస్టు



**మందస, మే 6(వార్త):** నాటుసారా కేసుల్లో ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసినట్టు ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారులు చెప్పారు. సోంపేట సీఐ కె.బేబీ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నాటుసారా నిర్మూలనలో భాగంగా నవోదయం 2.%ూ% కార్యక్రమంలో శ్రీకాకుళం అసిస్టెంట్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు, సిబ్బంది కలిసి మందస మండలంలోని మేఘమాల గ్రామం లో దాడులు నిర్వహించారు. మేఘమాల గ్రామానికి చెందిన సవర ఉమాపతి అనే వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించి, 240లీటర్ల నాటుసారాను సీజ్ చేశారు. ఒడిశా రాష్ట్రంలోని గంజాం జిల్లా బురతలి గ్రామానికి చెందిన బాదాముడి బిశ్వనాథ్, ఆమెరింగ్ గ్రామానికి చెందిన సవర రాము, మందస పట్టణానికి చెందిన కె.కామమ్మలను కేసులో ఇన్వాల్వ్ చేయడం జరిగింది. అదేవిధంగా నాటు సారా పాత కేసుకు సంబంధించి మందస మండలంలోని కారిగం గ్రామానికి చెందిన సవర రఘునాథ్ అనే వ్యక్తిని అరెస్టు చేసి, రిమాండ్ కు తరలించినట్టు చెప్పారు.

## చదువుతోనే ఉజ్వల భవిష్యత్

**మందస, మే 6(వార్త):** చదువు ఉజ్వల భవిష్యత్తు ఇస్తుందని మందస పట్టణంలోని శాఖా గ్రంథాలయం లైబ్రేరియన్ జె.విజయలక్ష్మి, ఉపాధ్యాయుడు టి.జయరాం అన్నారు. వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా శాఖా గ్రంథాలయంలో విద్యార్థులు, పిల్లలకు ప్రత్యేకమైన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతీ ఒక్కరూ చక్కగా విద్యనభ్యసించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. విద్యతోనే విజ్ఞానం కూడా వస్తుందన్నారు. చిన్న వయస్సులో మొబైల్స్, టీవీలకు బానిసకావద్దని హితవు పలికారు. పుస్తకాలను తప్పక చదవాలన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయం పాఠకులు, స్థానికులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## 9న నరసన్నపేటలో మెగా జాబ్ మేళా

**నరసన్నపేట, మే 6(వార్త):** నిరుద్యోగ యువతీ యువకులు మెగా జాబ్ మేళాను ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో మే 9 (శుక్రవారం)న ఉదయం 9 గంటల నుండి జాబ్ మేళా నిర్వహించనున్నారు. ఈ మేళాలో దాదాపు 12 ప్రైవేట్ కంపెనీలు పాల్గొని 615 ఖాళీలకు నియామకాలు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎస్ఎస్‌సీ, ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, బీఫార్మసీ చదివిన 18 నుండి 30 ఏళ్ల మధ్య వయసున్న నిరుద్యోగులు అర్హులని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు తప్పనిసరిగా %ఖుఅజాబఅఖుఎ.ఖజా.స్త్రశీజ.అఅ% వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకొని, రిఫరెన్స్ నంబర్, రెజ్యూమే, ఆధార్, విద్యార్హతల ఒరిజినల్స్, జెరాక్స్ కాపీలు, పాస్‌పోర్ట్ సైజు ఫోటోతో కలిసి ఉదయం 9 గంటలకు మేళా ప్రాంగణానికి రావాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఉరిటి సాయికుమార్ తెలిపారు. మరిన్ని వివరాలకు 99499 00672, 94932 90012 నంబర్లలో సంప్రదించవచ్చని చెప్పారు.



## పెండింగ్ ఇళ్లను త్వరితగతిన పూర్తి చేయాలి

**పలాస, మే 6(వార్త) :** రామకృష్ణాపురం లేఔట్ లో పెండింగ్ లో గల ఇండ్లను త్వరితగతిన పూర్తి చేయాలని పలాస మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు అన్నారు. అర్బన్ హౌసింగ్ లో గల పెండింగ్ ఇండ్లను త్వరగా చేయాలని జిల్లా కలెక్టర్ బుధవారం ఇచ్చిన టెలి కాన్ఫరెన్స్ ఆదేశాల ప్రకారము స్పష్టం చేశారు. పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలో గల రామకృష్ణాపురం లేఔట్ లో పెండింగ్ లో గల ఇండ్లను త్వరితగతిన పూర్తి చేయవలసిందిగా ఆదేశించి ఉన్నారు. సదరు ఆదేశము లను అనుసరించి కమిషనర్ పురపాలక సంఘ కార్యాలయంలో అందరు ఎమినిటీ కార్యదర్శులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ పురపాలక సంఘము రామకృష్ణాపురం లేఔట్ నకు సంబంధించి 1963 ఇండ్లకు గాను 1407 ఇల్లు పూర్తికాబడినవి అని, ఇంకను మిగిలి ఉన్న 556 పెండింగ్ ఇండ్ల కు కేవలం 91 ఇండ్లు మాత్రమే పూర్తిగా పూర్తి చేయబడి ఉన్నందున ఈ విషయమై కలెక్టర్ నేడు జరిగిన టెలికాన్ఫరెన్స్ లో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేయగా, పై విషయం పై దృష్టి సారించాలని అన్నారు. అందరు ఎమినిటీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి మిగిలి ఉన్న 465 ఇండ్లను కూడా త్వరితగతిన పూర్తి చేయవలసినదిగా ఆదేశించారు. ఈ విషయమై ఎవరైనా సిబ్బంది అలసత్వం వహించిన యెడల వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకొనబడునని హెచ్చరించారు. ఈ సమావేశంలో పురపాలక సంఘంలో గల ఎమినిటీ కార్యదర్శులు మరియు మున్సిపల్ సిబ్బంది హాజరయ్యారు.

## ఖరీఫ్ నాటికి కాలువలన్నీ సిద్ధం కావాలి



**శ్రీకాకుళం, మే 6(వార్త):** రానున్న ఖరీఫ్ నాటికి రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఏర్పడకుండా సాగునీటి కాలువలను సిద్ధం చేయాలని నీటిపారుదల శాఖ అధికారులకు ఎమ్మెల్యే శంకర్ సూచించారు. నగరంలోని ఎస్ ఈ కార్యాలయంలో నీటిపారుదల శాఖ అధికారులతో మంగళవారం ఎమ్మెల్యే శంకర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మేజర్ మైనర్ ఇరిగేషన్ పనులకు సంబంధించి అధికారులతో చర్చించారు. రెగ్యులర్, ఆర్ఎంసి బైరిదేశి గెడ్డకు సంబంధించిన పనులను ఇంజనీరింగ్ అధికారులతో చర్చించి ఏ మేరకు జరుగుతున్నాయో తెలుసుకున్నారు. ఖరీఫ్ కు సంబంధించి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఇప్పటినుంచి చిన్న కాలువలను ఎం జి ఆర్ ఎం ఎస్ నిధులతో కాలువల్లో పనులు చేపట్టాలని చెప్పారు. చెక్ డ్యాములను, ఇతర నీటిపారుదల శాఖకు సంబంధించిన పనులు కూడా ఎం జి ఎన్ ఇఆర్ఎస్ నిధులతో చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం నుంచి మెయింటెనెన్స్ నిధులు మంజూరైన వెంటనే మెయిన్ కెనాల్ పనులను కూడా చేయడానికి సిద్ధంగా ఉన్నమని తెలిపారు. సాగునీటి సంఘం చైర్మన్లు, ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ పనులను చేపట్టాలని రైతులకు అధికారులు అందుబాటులో ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అరవల రవీంద్ర, ఇతర సాగునీటి సంఘాల చైర్మన్లు, ఇరిగేషన్ శాఖ ఇంజనీర్లు, అధికారులు పాల్గొన్నారు.

## నాటక రంగానికి ఊపిరి పోద్దాం

**శ్రీకాకుళం, మే 6(వార్త):** కనుమరుగువుతున్న సంప్రదాయ కళా రూపాలను ప్రోత్సహించాలని, వాటికి పూర్వ వైభవం కల్పించాలని తేనెతెలుగు చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు పిలుపునిచ్చారు. పుట్టపర్తికి చెందిన ఈ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం శ్రీకాకుళంలో కళాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు అంజనప్ప, గౌరవాధ్యక్షుడు సామవేదం బాలసుబ్రహ్మణ్యం, కళాభిషేకం డైరెక్టర్ పెద్దరికం సాయి తదితరులు సీనియర్ కళాకారులను సన్మానించారు. అనంతరం సీనియర్ కళాకారులైన సీహెచ్ లక్ష్మి, ఎల్.చిన్నమ్మ నాయుడు, నీలారావు, కృష్ణారావు, ముద్దాడ వెంకటరమణ, ఎస్.మన్మథరావు, అమరాపు కృష్ణమూర్తి, గవర శ్రీనివాసరావు, బండి కుమారి, ప్రసాదరావు శర్మ, అప్పన్నబాబు, హార్మోనియం గోపాలనాయుడుకు ప్రశంసాపత్రాలను అందించారు. ఈ కార్యక్రమం రంగస్థల నటీమణి బైపల్లి దుర్గాకళ్యాణి ఆధ్వర్యంలో జరిగింది.



# అర్హులందరికీ సంక్షేమ పథకాలనందిస్తాం

**- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



**కోటబొమ్మాళి, మే 6(వార్త):** ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని గౌరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు అన్నారు. మంగళవారం టెక్కలి నియోజకవర్గం నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్నారు.ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. తాగు నీరు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ప్రజలకు వివరించారు. ప్రధానంగా ఉద్యోగ ఉపాధిఅవకాశాలు కల్పించాలని వినతులు వేస్తున్నాయి.నూతన ఫించన్లు మంజూరు చేయాలని, నూతన గృహాలు మంజూరు చేయాలని ప్రజల నుంచి పెద్దఎత్తున వినతులు అందుతున్నాయి. త్వరలో మంజూరు చేయడం జరుగుతుందని ప్రజలకు వివరించారు. ప్రజల నుంచి వచ్చిన వినతులు పరిశీలించి సంబంధిత అధికారులతో చరవాణిలో మాట్లాడి త్వరిగతిన ప్రజలకు మేలు చేసేవిధంగా సత్వర చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విధులలో అలసత్వం లేకుంగా అధికారులు పనిచేయాలని సూచించారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన, మెరుగుదలే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో మెరుగైన రీతిలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. నాలుగు మండలాల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్గో ఎయిర్‌పోర్టుపై కదం తొక్కిన ఉద్దానం




**మందస, మే 6(వార్త):** మందస మండలంలోని ఉద్దాన ప్రాంతమైన రాంపురం, గంగువాడ గ్రామంలో కార్గో ఎయిర్ పోర్టు వ్యతిరేక పోరాట కమిటీ అధ్యక్షుడు కొమర వాసు పిలుపు మేరకు అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా అధ్యక్షుడు సోర్ర రామారావు, ప్రజా కళ మండలి జిల్లా అధ్యక్షుడు రాపాక చిరంజీవి, రంగం కళాకారుడు కొనారి సూధన్ ఆధ్వర్యంలో కళజాతర కార్యక్రమం నిర్వహించి బాధిత రైతులకు బాసటగా నిలిచారు. బాధిత గ్రామాల్లో ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ పచ్చటి ఉద్దానంలో విధ్వంసకర ఎయిర్ పోర్టు నిర్మాణాలను చేపట్టవద్దని రైతు, మహిళా, విద్యార్థి, యువజన ప్రజా సంఘాలు డిమాండ్ చేశారు. రాంపురం, భేతాళపురం, చీపురుపల్లి పంచాయతీలోని గ్రామాల రైతులకు సంఘీభావాన్ని ప్రకటించారు. గ్రామాలను పర్యటించి ఆందోళనలో ఉన్న బాధిత ప్రజలకు మద్దతును తెలిపారు. అనంతరం సీపీఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ, సీపీఎం కార్యదర్శి డి.గోవిందరావు, సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసి జిల్లా కార్యదర్శి తాండ్రప్రకాశ్, ఉపకార్యదర్శి వంకల మాధవరావు, వంశధార సాధన కమిటీ సభ్యులు కొర్ల హేమారావు, నల్ల హడ్డి, జీడి రైతాంగ జిల్లా కన్వీనర్ తెప్పల అజయ్, పీడీఎస్ యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.వినోద్ మాట్లాడుతూ ఏ అభివృద్ధి పనులను చేపట్టినా ప్రజలకు ప్రయోజనం, వారి ఆమోదం పరిగణనలోకి తీసుకుని పాలకులు ఆలోచన చేయాలని, ప్రజల జీవనాధారాన్ని ధ్వంసం చేసే ఎయిర్ పోర్టు నిర్మాణాన్ని చేపట్టడం సరికాదని ప్రజలు తమ నిరసనలు తెలుపుతున్న వాస్తవాన్ని ప్రభుత్వం గమనించాలని వారు కోరారు. శ్రీకాకుళం జిల్లాలోని పలాస అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని మందస, వజ్రపుకొత్తూరు మండలాల సముద్రతీర ప్రాంతాలలోని సుమారు 13 గ్రామాల ప్రజల భూభాగంలో గ్రీన్ ఫీల్డ్ కార్గో ఎయిర్ పోర్టు నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న చర్యలను నిలుపుదల చేయాలని వారు కోరారు. మందస, వజ్రపుకొత్తూరు మండలాల పరిధిలోని సముద్ర తీరంలోని ఈ ప్రాంతంలో ఎయిర్పోర్ట్ నిర్మాణానికి అవసరమైన స్థలాలను ఎంపిక చేసి సుమారు14 వందల ఎకరాల ప్రజల జీవనాధార భూముల్ని ప్రజల నుంచి కొనుగోలు చేసేయత్నాలకు పూనుకుంటున్నారనే సమాచారాన్ని తెలుసుకున్న ప్రజలు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో ప్రజల ఆమోదం లేకుండా ఈ కార్గో ఎయిర్పోర్ట్ నిర్మాణ చర్యలను చేపట్టడం సరైందికాదన్నారు. ఉద్దానంలోని రైతులు, ప్రజలు తమ జీవనాధారాన్ని ధ్వంసం చేసే ఎయిర్ పోర్టు నిర్మాణం వద్దని వ్యతిరేకిస్తూ పోరాట బాటను పట్టారని తెలిపారు. ప్రజల భూములకు నష్టపరిహారాన్ని లెక్కించడానికి బదులు ప్రజల జీవనాధారాన్ని ధ్వంసం చేస్తున్నామనే స్పృహతో ప్రభుత్వం వ్యవహరించాలని సూచన చేశారు. ప్రజల ఆమోదంలేని ఇటువంటి నిర్మాణాలను ప్రభుత్వం ఇక్కడ ఏర్పాటుకు ప్రయత్నాలను మానుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రజాందోళన ఉధృతం కాకముందే ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని వారు కోరారు. ఇప్పటికే సంబంధిత గ్రామాల ప్రజలు ఉద్యమబాట పట్టిన వైనాన్ని గమనించే ప్రజా సంఘాలుగా మేము వచ్చామని వారన్నారు. వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని రైతులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బాధిత రైతు నాయకులు జోగి అప్పారావు, చిత్త గున్నయ్య, ఎన్.పరుశురాం, మర్ల సంతోష్, డా.వై.యస్.ఆర్.ఉద్యానవన యూనివర్సిటీ బోర్డు మెంబర్ బత్తిని లక్ష్మణ్, గుంటు లోకనాథం, గుంటు రామస్వామి, జోగి రాజు, ఎల్.నారాయణతో పాటు పెద్ద ఎత్తున గ్రామాల రైతులు,మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించని సమావేశాలేల?

**మెళియాపుట్టి, మే 6(వార్త):** గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించే దశగా ప్రతి మూడు నెలలకోమారు నిర్వహించే మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు వచ్చారా, వచ్చే అధికారులతో శాఖపరమైన పద్దులపై అరకొరగా సమీక్షించారా? సభ ముగించారా! అన్న రీతిలో మండల సమావేశం నిర్వహిస్తున్నారే తప్ప, గ్రామాలలో ప్రజలు ఎక్కడ ఏఏ సమస్యలు ఎదుర్కొంటున్నారు. వాటికి ఇప్పటివరకు శాఖాపరంగా చేపట్టిన చర్యలేంటి, ఇంకా మిగతాగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఏరకమైన చర్యలు చేపట్టాలనే ఆలోచన లేకపోవడంతో ప్రజాసమస్యలు ఎక్కడ పరిష్కారం కావడం లేదని సభలోకి వచ్చిన సభ్యులు నిస్సహాయత వ్యక్తం చేస్తూనే, మండల సమావేశంలో వచ్చే ప్రజా సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లే ప్రయత్నం ఎందుకు చేయడం లేదని, ఎందుకీ మండల సమావేశ నిర్వహణ అనే విమర్శలు గుప్పిస్తు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనికి సంబంధించి వివరాల్లోకి వెళితే మెళియాపుట్టి మండలాధ్యక్షురాలు రానా ఈశ్వరమ్మ అధ్యక్షతన మంగళవారం నాడు మెళియాపుట్టి మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీడీవో నరసింహ ప్రసాద్ పండా నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాలలో త్రాగునీటి ఎద్దడి ఉందని, గిరిజన గ్రామాల్లో సైతం నీటి సౌకర్యం లేదని సభ్యులు సభ దృష్టికి తీసుకుని రాగా దీనిపై సంబంధిత ఆర్డబ్ల్యూఎస్ ఏఈ బదులిస్తూ కెరాసంగి, గూడ, చందనగిరి, సవరముకుందాపురం, సవర సజ్జనాపురం, మూలముకుందపురం తదితర పలు గ్రామాలకు సంబంధించి తాగునీటి సమస్య ఉందని తెలియజేస్తూనే ఆయా నీటి పథకాల నిర్వహణకు టెండర్లు పిలిచారాన్నారు. వసుంధర, మామిడిగుడ్డి, హీరాపురం తదితర గ్రామాలకు సైతం త్రాగునీటి సమస్య ఉందని పరిష్కరించాలని సభ్యులు సభ దృష్టికి తీసుకొచ్చారు. మెళియాపుట్టి మండల పరిధిలో వివిధ రహదారుల నిర్మాణానికి సంబంధించి 25 కోట్ల రూపాయలతో అంచనాలు తయారు చేసి ప్రభుత్వానికి పంపించామని, అవి మంజూరై వచ్చిన తర్వాత పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇటీవల కాలంలో అక్టోబర్ నుంచి ఇప్పటివరకు నిర్మాణాలు చేసిన పనులకు సంబంధించి బిల్లులు పూర్తిస్థాయిలో మంజూరు కాకపోవడంతో ఇతర పనులు ముందుకు సాగడం లేదన్నారు. సమావేశంలో మండల అధ్యక్షురాలు ఈశ్వరమ్మ, ఎంపీడీవో నరసింహ ప్రసాద్ పండా, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## సుభలాయ్ పునరావాస కాలనీలో అమ్మవారి సంబరాలు

**హిరమండలం, మే 6(వార్త):** సకాలంలో వర్షాలు కురిసి, రైతులు పండించిన పంటలు సమృద్ధిగా పండాలని మంగళవారం అమ్మవా రికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలో సుభలాయ్ పునరావాస కాలనీ పంచాయతీలో అమ్మవారి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మహిళలు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ముర్రాటలు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ లంక రోజారాణి మాట్లాడుతూ, వర్షాలు సకాలంలో కురవాలని, ప్రజలు సుభిక్షంగా ఉండాలని పూజలు నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఈమెతో పాటు పురజనులు ఉన్నారు.

## పలాసలో..
# చెరువులు కబ్జా

☞ ఎర్ర చెరువు గర్భంలో వెలుస్తున్న అక్రమ కట్టడాలు ☞ పురుషోత్తపురంలోని ఎర్ర చెరువును చెరబడుతున్న భూ బకాసురులు ☞ చోద్యం చూస్తున్న అధికారులు





**పలాస, మే 6(వార్త) :** పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలో కబ్జాదారులు రెచ్చిపోతున్నారు. కాదేది కబ్జాకు అనర్హం అన్న చందంగా చెరువులను చెరబడు తున్నారు. పలాస పురుషోత్తపురంలోని సర్వే నెంబర్ 29 లోని ఎర్ర చెరువులో ఆక్రమణ పర్వం కొనసాగుతుంది. కొంతమంది ఆక్రమణదారులు సిండికేట్‌గా ఏర్పడి చెరువు గర్భాన్ని గ్రావెల్‌తో కప్పేస్తున్నారు. వెను(వెంటనే అక్రమ నిర్మాణాలు చేపట్టి భూ దోపిడీ పాల్పడుతున్నారు. ఎర్ర చెరువులో అక్రమ కట్టడాలు వెలుస్తున్నప్పటికీ మున్సిపల్, రెవెన్యూ అధికారులు గుడ్లప్పగించి చూస్తున్నారే తప్ప చర్యలు చేపట్టడం లేదనే ఆరోపణలు స్థానికుల నుంచి వెల్లువెత్తుతున్నాయి. అధికార, ప్రతిపక్షాలకు చెందిన కొంతమంది అక్రమార్కులు ప్రభుత్వ, పోరంబోకు భూములు, కొండలు, గుట్టలు, వరద కాలువలు తమ వశం చేసుకొని వ్యాపా రాలు చేస్తున్నారు. భూముల ధరలకు రెక్కలు రావడంతో ప్రభుత్వ భూములు కొట్టేసి యథేచ్ఛగా నిర్మాణాలు చేపడుతున్నారు. చెరువు గర్భంలో అక్రమంగా నిర్మించిన ఇళ్లను లక్షలాది రూపాయలకు విక్రయించి భూ దందాకు పాల్పడుతున్నారు. ఎర్ర చెరువులో అక్రమ కట్టడాల వలన చెరువు చాలా వరకు కుచించుకు పోయింది. రైతులకు సాగునీటి వనరుగా ఉపయోగపడుతున్న ఎర్ర చెరువు గర్భాన్ని అప్పనంగా కొట్టేస్తున్న కేటుగాళ్లపై క్రిమినల్ కేసులు పెట్టాల్సిన ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు ఎందుకు వెనుకడుగు వేస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ప్రభుత్వ భూముల్లో పేదలు గుడిసె వేసుకుంటే తొలగించే అధికారులు పబ్లిక్‌గా ప్రభుత్వ ఎర్ర చెరువులో భవన నిర్మాణాలు చేపడుతున్న అక్రమార్కులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు గగ్గోలు పెడుతున్నారు. అక్రమార్కులు ఇచ్చే తాయిళాలకు లొంగిపోయిన అధికారులు చెరువు గర్భంలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను, ఆక్రమణలను అడ్డుకోవడం లేదని పట్టణ ప్రజలు బాహాటంగా ఆరోపిస్తున్నారు. ఈ విషయమై పలాస - కాశీబుగ్గ మున్సిపల్ కమిషనర్ ఎన్ రామారావు వివరణ కోరగా చెరువు గర్భంలో అక్రమ కట్టడాలకు అనుమతి లేదన్నారు. ఎర్ర చెరువులో అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న ఇళ్లను తొలగిస్తామని పేర్కొన్నారు.

## రిమ్స్‌లో వార్డుల తనిఖీ

**శ్రీకాకుళం, మే 6 (వార్త):** జిల్లా కేంద్రంలోని సర్వజనాసుపత్రి (రిమ్స్)ను ఆర్ఎంవోలు డాక్టర్ సుభాషిణి, రమేష్‌నాయుడు మంగళవారం తనిఖీ చేశారు. పలు వార్డులకు వెళ్లి రోగులతో మాట్లాడి సేవలపై ఆరా తీశారు. వార్డులు శుభ్రంగా ఉంచాలని, అధ్వానంగా ఉంచితే చర్యలు తీసుకుంటామని సంబంధిత సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శానిటేషన్ పనులు నిత్యం సక్రమంగా చేయాలని సూపర్‌వైజర్లకు సూచించారు. కొందరు సిబ్బంది ఎఫ్ఆర్ఎస్ వేసి వెళ్లిపోతున్నట్టు తన దృష్టికి వచ్చిందని వారిపై చర్యలు తప్పవన్నారు. ఈఎన్‌టీ వార్డులకు వెళ్లి అక్కడికి సిబ్బంది పలు సూచనలు చేశారు. రోగులు, వారితో పాటు వచ్చే అటెండెన్స్‌తో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలన్నారు. సదరం శిబిరాలకు పెద్ద ఎత్తున రోగులు వచ్చే అవకాశం ఉన్నందున వారికి అవసరమైన సమాచారం ఇవ్వాలన్నారు.







## గొట్టాబ్యారేజి దిగువన ఇసుక అక్రమ తవ్వకాలు

**హిరమండలం, మే6 (వార్త):** ఇసుక విధానంలోని లోపాలను ఆధారంగా చేసుకుని మండలంలో ఇసుక మాఫియా చెలరేగి పోతోంది. వంశధార నదీపరీవాహక ప్రాంతాల్లో అక్రమంగా ఇ సుక తవ్వకాలు తవ్వుకున్నోడికి తవ్వుకున్నంత అన్న చందంగా సాగుతోంది. పలుమార్లు అధికారులు కొరడా ఝుళిపించినా యథావిధిగా గొట్టాబ్యారేజికి సుమారు 500 మీటర్ల దూరంలో వంశధార నదిలో యథేచ్ఛగా ఇసుకను అక్రమంగా తవ్వుకుపోతున్నారు. నదీతీర ప్రాంతాలైన భగీరథపురం సమీపంలో మెగా రక్షిత మంచినీ టి పథకానికి సమీపంలో, పిండ్రువాడ తదితర ప్రాంతాల నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేప డుతున్నారు. అలాగే ఇక్కడినుంచే ఒడిశా ప్రాంతా లకు తరలిస్తున్నట్లు సమాచారం. ఇసుక అక్రమంగా తరలిస్తున్నా అధికారులు చూసీచూడనట్లుగా వ్యవ హరిస్తోండటం పలు అనుమానాలకు తావిస్తోందని పలువురు భావిస్తున్నారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టాల్సిన అధికారుల అండదండలు వారికి ఉ న్నాయనే ఆరోపణలు వస్తున్నాయి. ఇసుక అక్రమా లు చేపడుతున్న ప్రదేశాల్లో ట్రెంచ్‌లు తవ్వకపో వటంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు

ఉదయం వేకువ జాము నుంచి సుమారు 9 గంటల సమయంలోపు, సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి సమయాల్లో వంశధార నదిలోకి మెట్ట తోటకు సమీపంలో ఇసుక ట్రాక్టర్లు దిగుతుంటాయి. ఇసుక నింపుకొని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. రెవెన్యూ, పోలీసు అధికార యంత్రాంగం చూసీచూడనట్లుగా వ్యవహరిస్తోండటంతో ఇసుకాసురులు రెచ్చిపోతున్నారు.

### గొట్టాబ్యారేజికి ముప్పు...!

గొట్టాబ్యారేజికి దిగువ భాగాన వంశధార నదిలో సుమారు 500 మీటర్ల దూరంలో ఇసుక తవ్వకాలు జరుపుతున్నారు. దీంతో గొట్టాబ్యారేజికి ముప్పు ఏర్పడనుంది. ఇప్పటికే గొట్టాబ్యారేజి దిగువన రాళ్ల పేర్పడి (జడ్డిస్టోన్స్) పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. గొట్టాబ్యారేజికి దిగువన ఇసుక తవ్వ కాలు జరుపుతోండటంతో రాళ్ల పేర్పడి అంతకంత కూ శిథిల స్థితికి చేరుకుంటుంది. దీనిపై పర్యవేక్షిం చాల్సిన అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరి స్తున్నారు. ఇసుకాసురులపై చర్యలు తీసుకోకుంటే గొట్టాబ్యారేజికి ముప్పు ఏర్పడే పరిస్థితి ఉందని పలు వురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546